ఇల్లు

కొలను వేంకట దుర్గాప్రసాద్

రమణమూర్తి డబ్బు జేబులో వేసుకుని బ్యాంక్ నుండి బయటకు వచ్చాడు

మధ్యాహ్నం ఎండ మండిపోతోంది బ్యాంక్‌లో పట్టిన మొహం మీది చెమటను కండువాతో తుడుచుకున్నాడు. అప్పటివరకూ, చెమటకు ముక్కుమీద నుండి జారిపోతున్న కళ్ళజోడు కాస్త నిలకడగా వుంది.

సంవత్సరాల తరబడి నిజాయితీగా చేసిన సేవకు ప్రతిఫలంగా నెల నెలా పెన్షన్ ఇస్తోంది ప్రభుత్వం. ఈ పెన్షన్ లేకపోతే తనలాంటి వాళ్ళకు చాలా ఇబ్బందే! జేబులో పెన్షన్ డబ్బును తడుముకుంటూ అనుకున్నాడు

అతని మనసులో 'ఇల్లు' మెదిలింది. ఆ ఇంటివేదారి పట్టాడు. ఆ ఇంటిని తల్చుకుంటే రమణమూర్తికి చాలా ఉత్సాహంగా వుంటుంది అతనెప్పుడూ నెమ్మదిగా ఆలోచిస్తూ నడుస్తాడు కానీ ఆ ఇంటికి వెళదామని పించినప్పుడు తనకు తెలీకుండానే వడివడిగా అడుగులేస్తూ నడుస్తాడు.

రమణమూర్తి ఆ ఇంటి ముందు ఆగాడు. దాని చుట్టూ ప్రహారీగోడ వుంది. మధ్యలో మంచి కలపతో చేసిన చిన్న గేటు వుంది. చాలా పాతది అయినా చెప్పుకోతగినంత గట్టిగానే వుంది.

రమణమూర్తి గేటును తాకాడు. మనసు ఏదో ఆనందానుభూతికి లోనయింది. మెల్లగా గేటును తీసాడు చప్పుడయింది లోపలికి అడుగు పెట్టి మళ్ళీ గేటు వేసేసాడు. మరి రెండడుగులు వేసి ఇంటికేసి చూసాడు.

ముందర పెంకు వసారా, వెనక డాబా గదులు. రెండు వాటాలున్న ఇల్లు అది. ఒక్కొక్క వాటా మూడు గదులు.

రమణమూర్తి వసారాలోకి అడుగు పెట్టాడు. అప్పుడే గుమ్మం తలుపు తీసి నిలబడింది ఆమె.

'ఏమ్మా! శంకరంగారు వున్నారా?' అడిగాడు

'ఆయనింకా బ్యాంక్ నుండి రాలేదు. వచ్చేవేళయింది. వచ్చి కూర్చోండి' అంది ఆమె శంకరం భార్య సుశీల.

శంకరం పనిచేసే బ్యాంక్ ఉదయం, సాయంత్రం పని చేస్తుంది. శంకరం మధ్యాహ్నం వేళల్లో ఇంట్లోనే వుంటాడని తనకి తెలుసు. ఇవాళెందుకో ఇంకా రాలేదు. అతనొచ్చేవరకూ పదినిముషాలు కూర్చుంటాను. అయినా పదినిముషాలు కాదు, పది గంటలు కూర్చోమన్నా తను ఈ ఇంట్లో కూర్చోగలడు, అనుకున్నాడు రమణమూర్తి.

ఆమె కుర్చీ తెచ్చి వసారాలో వేసింది. రమణమూర్తి కూర్చున్నాడు కొద్దిగా కాళ్ళు చాపి, కుర్చీలో వెనక్కి వాలాడు ఒక్క క్షణం అతని మనసు ఎటో తేలిపోతోంది సంతోషంతో

కళ్ళు తెరిచాడు. మంచినీళ్ళు కావాలా అని అడుగుతుందేమోనని ఎదురు చూసాడు ఆమె అడగలేదు. ఆమె లోపలికి వెళ్ళిపోబోతున్నసమయంలో —

'కాస్త మంచి నీళ్ళు ఇవ్వమ్మా!' అడిగాడు రమణమూర్తి.

సుశీల కాస్త కంగారుపడింది. 'ఇవాళ పంపులో నీళ్ళు రాలేదు బాబాయిగారు. బావినీళ్ళు వాడుతున్నాం ...' అంది.

'బావి నీళ్ళకేం! అవంటే నాకు చాలా యిష్టం తెచ్చిఇవ్వమ్మా!' అడిగాడు రమణమూర్తి సంబరపడిపోతూ.

సుశీల బావినీళ్ళు తెచ్చి ఇచ్చింది — అవి ఆయన చేత తాగిస్తున్నందుకు బాధపడుతూ.

నీళ్ళు తాగి, గ్లాసు ఆమెకు తిరిగి ఇచ్చాడు. 'చూడమ్మా! ఈ ఇల్లు కట్టి

సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ ఆంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యస్. సరోజిని, డాక్టర్ వి. మధు

H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్,

విజయవాడ—1.

బ్రాంచి: శిలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.

తాజా వార్తలకు!

ఆంధ్రపత్రిక దినపత్రిక

చదవండి!

చర్మ రోగం సోకిందా?



ఉపశమనం కల్గించే లిచెన్‌సా స్కిన్ అయింటు మెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతోకూడిన నిరపాయకరమగు నాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు...మరియు మొటిమలకు, చమటకాయలకు పొడుపుడుకాయలకు!

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

లిచెన్‌సా

స్కిన్ అయింటు.మెంటు

7560 TG

ఇల్లు

నప్పుడు ఇదంతా పెద్ద మైదానం. అరమైలు వరకు ఇళ్ళు కనపడేవి కావు. మోకాలి లోతు బురద వుండేది. అప్పుడు ఈ వీధికి పంపు లెక్కడివి? ఈ బావినీళ్ళే వాడేవాళ్లం. ఇప్పుడు వూరు పదింతలయింది. ఈ వీధులు తారు రోడ్లయ్యాయి. పంపులు వేసారు. వీధిలైట్లు వేసారు.' అన్నాడు.

సుశీల గ్లాసు తీసుకుని లోపలికెళ్ళింది. గేటు చప్పుడయింది. శంకరం రాక గమనించి రమణమూర్తి కుర్చీలోంచి లేచాడు.

'కూర్చోండి! ఎంత సేపయిందీ వచ్చి?' అడిగాడు శంకరం, కాలి జోళ్ళు విడుస్తూ.

'అయిదు నిముషాలవుతుంది, అంతే!' అన్నాడు రమణమూర్తి మళ్ళీ కుర్చీలో కూర్చుంటూ.

శంకరం లోపలికెళ్ళి బట్టలు మార్చుకుని, బావిదగ్గరికెళ్ళివచ్చాడు. తుండులో మొహం తుడుచుకున్నాడు. కుర్చీ ఒకటి తెచ్చి వసారాలో వేసుకుని కూర్చున్నాడు

'భోజనం చేయలేదనుకుంటా, చేసిరండి. నేను కూర్చుంటాను'అన్నాడు రమణమూర్తి.

'ఫరవాలేదులెండి ఆకలిగా లేదు. తర్వాత తింటాను' అన్నాడు శంకరం

'అయ్యో! ఒంటిగంటి అవుతోంది. మీరు భోంచెయ్యండి. నేను కూర్చుంటాను. తర్వాత కాసేపు మాట్లాడుకోవచ్చు'అన్నాడు రమణమూర్తి, ఎక్కువసేపు కూర్చుని పోవచ్చుననే నెపంతో.

'మీరూ భోంచేద్దురు గాని రండి' అన్నాడు శంకరం.

రమణమూర్తి నవ్వాడు. 'నాకుప్రొద్దుటే భోజనం చెయ్యడం అలవాటు. ఉద్యోగం నుంచి రిటైరయినా భోజనం వేళలో మార్పులేదు' అన్నాడు.

'ఏదైనా పనిమీద వచ్చారా!' శంకరం అడిగాడు.

'వూరికేనే, మిమ్మల్ని ఓసారి చూసి పోదామని...' రమణమూర్తి అన్నాడు.

'ఈయన ఇల్లు చూడడానికి వచ్చాడు, తనను చూడడానికి కాదు' అనుకుని శంకరం నవ్వుకున్నాడు.

'పక్కవాటాలో ఆయనకు ట్రాన్స్ఫరు అవుతోందని అన్నారు, అయిందా!' రమణమూర్తి ఆత్రంగా అడిగాడు.

'లేదు. దానికోసమే ఎదురు చూస్తూ వున్నాడాయన' అన్నాడు శంకరం.

రమణమూర్తిలో మొలకెత్తిన ఆశ పెద్దదయింది. అయితే ఆ వాటా తను అద్దెకు తీసుకోవచ్చు అనుకున్నాడు.

'కానీ, ఈ ఇల్లు అమ్మేస్తున్నాం. నా ఫ్రెండు కొంటున్నాడు. రాతకోతలు జరుగుతున్నాయి.' అన్నాడు. ఆ మాట వినగానే రమణమూర్తి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. 'అమ్మేస్తున్నారా!' అతని నోటి వెంబడి మాట సరిగా రాలేదు. రమణమూర్తి దిగులును చూసి శంకరానికి జాలేసింది.

'అవును, మా చెల్లెలి పెళ్లి నిశ్చయమయింది. బాగా డబ్బు అవసరమయింది. పైగా నాకు ఈ వూర్నుండి ట్రాన్స్ఫరు అయింది' అన్నాడు శంకరం.

రమణమూర్తి తల వంచుకుని నేలని చూస్తూ వుండిపోయాడు. అతనికి నేల మసక మసకగా కనిపిస్తోంది కళ్ళజోడు లోంచి. రెండు క్షణాలు గడిచాయి.

'మీ భోజనానికి ఆలస్యం అవుతోంది -- ఇక నేను వెళ్తాను!' అంటూ లేచాడు రమణమూర్తి

శంకరం మాట్లాడలేదు. రమణమూర్తి మెల్లగా నడుచుకుంటూ గేటు దగ్గర కొచ్చాడు. ఒక్కసారి వెనక్కి తిరిగి ఇంటిని చూసాడు. నస్సన్న దుఃఖానికి ముక్కు వణికింది. గభాల్న రోడ్డు వేపుకు తిరిగి, గేటు తీసి, బయటకొచ్చి మళ్ళీ గేటు వేసేసారు. మెల్లగా నడుస్తూ ఆలోచిస్తున్నారు.

మెయిన్‌రోడ్డు చేరుకున్నాడు. బస్సు కోసం చాలాసేపు నిలబడ్డాడు. ఇక నిలబడలేక అక్కడే బడ్డీదుకాణం దగ్గర వున్న చిన్న బెంచీమీద కూర్చున్నాడు. ఎండ మండుతోంది. గాలి లేదు చెమటకు లాల్చీ తడిసి పోయింది. కళ్ళజోడు తీసి కండువాతో మొహం తుడుచుకున్నారు ఒకసారి. తను అద్దెకున్న ఇంటికి వెళ్లే బస్సులు గంటకొకటి రావడం అదృష్టం. ఇలా ఎంతసేపు కూర్చోవాలో!

రమణమూర్తి ఎక్కవలసిన బస్సు వచ్చింది. బస్సు ఎక్కాడు. అయిదారుమైళ్ళ తర్వాత అతను దిగవలసిన చోటు వచ్చింది. బస్సు దిగి ఇంటిదారి పట్టాడు.

'అప్పుడే వచ్చేసారా! కబుర్లు చెపుతూ సాయంత్రంవరకు ఆ ఇంట్లోనే కాలక్షేపం

"చెప్తారనుకున్నా" అంది జానకి తలుపు తీస్తూ.

రమణమూర్తి కాళ్ళు కడుక్కుని ఇంట్లోకి వచ్చాడు. పడక కుర్చీలో వాలాడు. జానకి రమణమూర్తిని చూసి 'మజ్జిగ తీసుకురానా!' అడిగింది.

'వద్దులే!' అన్నాడు కళ్ళు మూసుకుని.

'ఏమిటలా వున్నారు! ఒంట్లో బాగోలేదా!' కాస్త కంగారుగా అడిగింది.

'అదేంలేదు. బాగానే వుంది' అన్నాడు కళ్ళు మూసుకుని ఆలోచిస్తూ.

నలభై ఏళ్ల పై మాట.

నాన్న స్థలం కొన్నాడు ఆ స్థలం ఒక పెద్ద మైదానంలో వుంది. నాలుగు ఫర్లాంగుల దూరంలో ఒక్క ఇల్లు కూడా లేదు. అటువంటి చోట నాన్న ఇల్లు కట్టించాడు. మరి అప్పుడు అందుబాటులో దొరికిన స్థలం అది. అప్పటికి తన హైస్కూలు చదువు అయింది ఎండాకాలం శెలవులు అప్పుడే ఇల్లు కట్టడం మొదలయింది.

ఆ ఇల్లు కట్టేనపుడు తను దగ్గర వున్నాడు రాత్రిళ్లు ఒక మనిషితో పాటు తను కూడా కాపలా వుండేవాడు. వెన్నెల్లో ఇంటికోసం తెప్పించిన ఇసుక దిబ్బ మీద దుప్పటి పరచి పడుకునేవాడు. ఏవేవో వూహలు. ఇల్లు పూర్తి అయిన తర్వాత గదులు బాగా చక్కగా తీర్చిదిద్దాలనుకునేవాడు. ఎక్కడెక్కడ ఏ వస్తువు వుంచాలో గుర్తు పెట్టుకుంటూ వుండేవాడు. ఇల్లు కట్టేవాళతో తనూ ఒకడయి పని చేసేవాడు. గోడలు కొద్ది కొద్దిగా కట్టడం పూర్తి అయిన తర్వాత, తనే వాటికి స్వయంగా నీళ్లు పోసేవాడు— బావిలో నీళ్ళు తోడి. సరదా కోసం మేస్త్రీ దగ్గర తాపి లాగి గోడమీద ఇటుకలు పేర్చి సిమెంటు కూర్చేవాడు. 'నువు కూర్చోలేవయ్యా. నీ కెందుకు చేతగాని పనులు. చూడు, గోడ ఎంత వంకరగా వచ్చిందో' అని కోప్పడేవాడు మేస్త్రీ.

రోజూ పనివాళ్ళకు, మేస్త్రీకి ఎంత అయిందో ఖర్చు రాయమనేవాడు నాన్న. సిమెంటు బస్తాల కోసం డబ్బు ఇచ్చేవాడు. తనే దగ్గర వుండి వాటిని కొని బండిమీద వేయించి తీసుకొచ్చేవాడు.

ఇల్లు కట్టడం చాలా పొదుపుగా జరిగింది. నాన్న చేస్తున్నది చిన్న ఉద్యోగం. పైగా ఇల్లు అప్పుతో కడుతున్నది. అందుకని ఏ వస్తువూ నిరుపయోగం కాకుండా చూసుకునేవాడు నాన్న.

ఇల్లు పూర్తయింది. గృహప్రవేశం జరిగింది. కానీ ఇంటిపని చాలా వుండిపోయింది. ఇంటాబయటా, లోపల సిమెంటు పూత కాలేదు. ప్రహరీ లేదు. అప్పుతో కట్టడంవల్ల జీతంలోంచి కొంత తీసి అప్పు తీర్చవలసి వచ్చేది. దానితో ఆర్థికంగా ఇబ్బందులు పెరిగాయి. నా కాలేజీ చదువు ఆర్నెల్లతో ఆగిపోయింది. రెండేళ్లు గడిచాయి అలా. తర్వాత తనకు ఉద్యోగం వచ్చి వేరే వూరు వెళ్ళాడు. శెలవలు వచ్చినప్పుడల్లా తను ఈ వూరు వచ్చేవాడు. తను నెలనెలా పంపిన డబ్బుతో కొంత ఇంటి పనులు జరుగుతూ వుండేవి. అప్పు తీర్చడం కూడా సుఖంగానే జరిగిపోయింది. తన వూరికి బదిలీకోసం ఎంతో ప్రయత్నించాడు. కానీ రాలేదు. వేరే వూళ్లు తిరిగాడు. అయినా నెలనెలా డబ్బు పంపుతూనే వున్నాడు. ఇంటి లోపలా బయటా సిమెంటు పూత జరిగింది. చుట్టూ కాస్త కాస్తగా గోడ లేచింది.

మరో అయిదేళ్ళు గడిచాయి. తనకి మాత్రం తన వూరికి ట్రాన్స్‌ఫర్ కాలేదు. సొంత ఇంట్లో వుందామన్న కోర్కె, అలాగే వుండిపోయింది. చాలా కాలం తర్వాత తనకు ట్రాన్సుఫరు అయింది ఈ వూరుకి. అంత కాలం వూరూరా తిరుగుతూ ఇరుకు అద్దె కొంపలో గడిపిన తనకు, సొంత ఇంట్లో పాదం మోపగానే, పునర్జన్మ ఎత్తినట్టు అనిపించింది.

కానీ ఆ సంతోషం ఎంతోకాలం నిలువలేదు. ఇద్దరు చెల్లెళ్లు పెళ్లికి ఎదిగారు. సంబంధాలు కుదిరాయి. డబ్బులేదు. తండ్రితో తను చర్చించాడు. చివరకు, ఎంతో బాధగా, ఇల్లు అమ్మాలనే నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది.

ఇల్లు పోయింది. చెల్లెళ్ళ పెళ్లి జరిగిపోయింది.

అంతే! ఈ వూళ్లో అద్దె ఇంట్లో వుండలేక బదిలీ చేయించుకుని వేరే వూరు వెళ్లిపోయాడు తను, తల్లిదండ్రులతో.

పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు.

కాలం గడిచింది. తనూ, జానకి ఇద్దరు పిల్లలతో మిగిలాం. ఎన్నో వూళ్ళు ఉద్యోగ నిర్వహణలో తిరిగాడు. పిల్లలు చదువుకున్నారు. ఇద్దరూ గుమస్తా ఉద్యోగాలు సంపాదించుకున్నారు. పెళ్లిళ్లు అయినాయి. చెరొక వూళ్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

తను ఈ సంవత్సరమే రిటైరయ్యాడు. తన వూళ్లోనే వుండాలనిపించింది. కొడుకుల దగ్గరకు వెళ్లాలనిపించలేదు. తన వూళ్లో ఇల్లు లేకపోయినా, ఆ 'ఇంట్లో' కనీసం అద్దెకుండాలన్న కోరిక జనించింది. కానీ అది ఖాళీగాలేదు. వున్నా, అద్దె భరించలేనిది అవుతుంది. అందుకే నెలనెలా పెన్షన్‌కోసం బ్యాంక్‌కు వెళ్లినపుడు, ఆ 'ఇంట్లో' కాసేపు కూర్చుని వెళ్లడం అలవాటు అయింది. శంకరం తనని అర్థం చేసుకున్న మనిషి. కానీ అతను ఇల్లు అమ్మేస్తున్నాడు. తనకి





ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

నిర్వ్యాపారత

ప్రతి ప్రాణీ ఏదో ఒక పని చేస్తూనే వుంటుంది. కీటకాల దగ్గర నుండి మానవుల దాకా అంతా ఏదో పనిలో నిమగ్నులయి వుండడం కానవస్తుంది. ఉదాహరణకు చీమలను తీసుకోవచ్చు. అవి ఒక క్షణం కూడా నిర్వ్యాపారంగా వుండవు. క్రమశిక్షణ వాటివల్లనే మనం నేర్చుకోవచ్చు. అవి ఎక్కడికి వెళ్ళినా బారులుతీరి వెళతాయి గాని చెదురు మదురుగా వెళ్ళవు. ఒకవేళ ఏదయినా ఒక చీమ వరుస తప్పిందంటే నాయకత్వం వహించిన చీమలు దానిని వరుసలో వుంచుతాయి.

పని లేకుండా ఏ మానవుడూ ఉండడు. ఏదో ఒకటి చేస్తూనే వుంటాడు. అలస భావం వున్నవారు అప్రయోజకులుగా లెక్కించబడతారు. ఆముష్మికానికి గాని, ఐహికానికి గాని నిర్వ్యాపారత పనికిరాదు. కర్మాచరణ అవశ్యమే! కోపం, పొంగిపోవుట, గర్వం, అసంతృప్తి, దురభిమానం ఎలాంటి చెడ్డ గుణాలో నిర్వ్యాపారత కూడా అటువంటిదే అని మన పెద్దలు చెప్తున్నారు. స్వధర్మాచరణ విధించడంలోని యీ అంతరార్థాన్ని మనం గ్రహించవలసి వుంటుంది.

స్వధర్మాన్ని ఆచరించే సమయంలో ఒక వేళ మరణం సంభవించినా అది మంచిదే అని "స్వధర్మేని ధనం శ్రేయః" అనే ఆప్తవాక్యం చెప్తున్నది. ఆముష్మికానికి తపస్సు, ధ్యానం, సమాధి నియమం మున్నగునవి అవసరం. ఐహిక జీవితానికి జీవిక కోసం ఏదో కర్మ చెయ్యడం అవసరం. వ్యాపారం అంటే క్రయ విక్రయాలు చెయ్యడమని మాత్రం అర్థం కాదు. అది కర్మలన్నిటినీ తెలుపుతుంది.

తాను పని చెయ్యక ఇతరుల చేత పని చేయిస్తూ అధికారం చెలాయించే వారిపై పనివారికి గౌరవం వుండదు. తాను యజమానిని అనే అహంకారం విడిచి, తానూ తక్కినవారివలెనే – పనివాడననే భావంతో వారితో కలిసి మెలిసి పని చేసినప్పుడే అతనికి గౌరవం వుంటుంది. అట్టి యజమానులు గల సంస్థలలో చిక్కులు వుండవు. పనివాళ్ళు చిత్తశుద్ధితో పని చేయగలుగుతారు. సంస్థ కార్యక్రమాలు సక్రమంగా జరిగిపోతూ వుంటాయి. కష్టపడి పనిచేసే యజమానికి పనివాళ్ళ కష్టసుఖాలు బాగా అర్థమవుతాయి. అతడు వారికి కావలసిన సదుపాయాలు చేస్తాడు. గౌరవం సంపాదిస్తాడు. అలసత్వం నశిస్తుంది. అందువల్ల శారీరకంగానూ, మానసికంగానూ నిరామయుడై వుండగలడు.

ఇక అక్కడికెళ్ళే అవకాశం వుంటుందా? వుండదు!

* * *

పదిరోజుల తర్వాత రమణమూర్తికి శంకరం దగ్గరకు వెళ్ళాలనిపించి బయలుదేరాడు. శంకరం ఇంట్లో సామానులు సర్దుతున్నాడు. రమణమూర్తి చూసి 'వచ్చారా! మిమ్మల్ని కలవడం ఎలా అని ఆలోచిస్తూ వున్నాను. నాకు ట్రాన్స్‌ఫరు అయింది కదా. సామాను తీసుకెళుతున్నాను. ఇల్లు అమ్మేసాను. ఇతను మా ఫ్రెండు రవి. ఇతనే కొన్నాడు.' అన్నాడు, రవిని రమణమూర్తికి పరిచయం చేస్తూ.

'పక్కవాటా కూడా ఖాళీ అయినట్టు వుందే!' రమణమూర్తి గమనించి అన్నాడు.

ఇల్లు

'అవును నిన్ననే ఖాళీ అయింది' అన్నాడు రవి.

'బాబాయిగారూ, మీరు ఒక వాటలో వుండొచ్చు. మా వాడు మంచివాడులెండి. అద్దె ఎక్కువ తీసుకోడు' అన్నాడు. రవి నవ్వాడు. రమణమూర్తికి సంతోషమేసింది. అద్దె తనకు అందుబాటులో లేకపోయినా, ఒక వాటాలో వచ్చేయదల్చుకున్నాడు ఆ క్షణం.

గేటు చప్పుడయింది. ఒకతను వస్తూనే 'ఏమోయ్, ఇంకా ఖాళీ చేయించలేదా!' అన్నాడు. 'తొందర పెట్టకు నాయనా! చేస్తున్నాం' అన్నాడు శంకరం. 'ఈయన రమణమూర్తిగారు. ఈ పక్క వాటాలోకి వస్తారు.' అని శంకరం అతనికి పరిచయం చేసాడు. 'ఇతను కూడా మా ఇద్దరికి ఫ్రెండు. ఈ వాటా ఇతను తీసుకుంటున్నాడు అద్దెకు. ఆఫీసు పెడతాడు.' అన్నాడు శంకరం.

ప్రక్కనే ఆఫీసు అనగానే, రమణమూర్తికి ఏమిటో ఇబ్బంది అనిపించింది. 'ఏం ఆఫీసు?' అడిగాడు.

'మారేజ్ బ్యూరో! ఆడపిల్లలకు సంబంధాలు చూసిపెట్టే ఆఫీసు' అన్నాడు శంకరం. రెండు క్షణాలు ఆలోచించాడు. చల్లబడిన మనసుతో రమణమూర్తి ప్రేమగా ఇంటిని పరికించాడు. ★